రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.13, వంకాయ రూ.28, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.21, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.34, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.23, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.18, అరటి కాయ రూ.09, చిక్కుడుకాయ రూ.45, చామగడ్డ రూ.40, మునగ రూ.85, చిలుకడ దుంప రూ.65, బీట్‌రూట్ రూ.23, కీర రూ.35, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.35. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

'వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం'

నాగోలు: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు పూర్తిన్యాయం జరుగుతుందని వైశ్య వికాస వేదిక నాయకులు, విశ్వంభర దినపత్రిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా, ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తిన సుధాకర్ మాదిగ అన్నారు. కొత్తపేట డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. మూడు దశాబ్దాలపాటు ఎస్సీ వర్గీకరణ కోసం తెలుగు నేలపై సుదీర్ఘం గా మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమం సామాజిక న్యాయమైన డిమాండ్ అన్నారు. బత్తిన సుధాకర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న నగరంలో జరిగే 'వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన'కు ఎల్‌బీనగర్ నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పరశురామ్, రవి, అశోక్, ఎల్లేష్, రాజు, సురేష్, వెంకన్న, రాజు, అశోక్, ఉపేందర్, మధుసూదన్, శ్రీకాంత్, చంటి, సతీష్, ప్రవీణ్, తిరుమల్, రమేష్, శ్రీను, ఉదయ్ పాల్గొన్నారు.

నిబద్ధతతో చేసే సేవలతోనే గుర్తింపు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నల్లా కృష్ణారెడ్డి

చంపాపేట: నిస్వార్థం, విధి నిర్వహణలో నిబద్ధతతో చేసే సేవలతోనే ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం కూడా సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని చంపాపేట డివిజన్ సాయిరాంనగర్ కాలనీ సంక్షేమ సంఘ మాజీ అధ్యక్షుడు నల్లా కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సంక్షేమ సంఘ భవనంలో ఆయన ఆధ్వర్యంలో 20 మంది విశ్రాంత, ప్రస్తుత ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, ముకుందరెడ్డి, గోపాల్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పూజల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

లింగోజిగూడ: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తోందని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కర్మన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మీకన్వెన్షన్ హాల్లో మూడ్రోజులుగా జరుగుతున్న సర్వ సౌభాగ్యదేవి త్రయ గీతా జ్ఞాన యజ్ఞ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సూరిశెట్టి సింహయ్య, శ్రీనివాస్‌గుప్తా, సురేష్‌గుప్తా, శశిధర్‌గుప్తా ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమం మహాపూర్ణాహుతితో ముగిసింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, కిరణ్‌కుమార్, సునితారెడ్డి, రాజు, మొగుల్లపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

సనాతన ధర్మ వ్యాప్తికి కృషి చేయాలి



సదస్సులో పాల్గొన్న శ్రీరామచంద్రమూర్తి

దిల్‌సుఖ్‌నగర్: కల్వకొలను చిత్తరంజన్ దాస్ స్మారక సేవా సంస్థ (కేసీడీటీ) ఆధ్వర్యంలో ఆదివారం అల్కాపురి కమ్యూనిటీ భవనంలో సనాతన ధర్మ వ్యాప్తి విశ్వమానవ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి 500 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కల్వకొలను శ్రీ రామ చంద్రమూర్తి మాట్లాడుతూ.. సనాతన ధర్మ వ్యాప్తికి ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ సంస్థ లోక కల్యాణం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.

గణతంత్రం.. ఘన చరితం



ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎటు చూసినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు, కాలనీలు, బస్తీల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



వనస్థలిపురంలో 2500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



ఎన్‌టీఆర్‌నగర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి



మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్‌లో జెండా ఎగురవేసిన ఎస్‌జీఎస్ దామోదర్



ఆర్‌కేపురం నారాయణ స్కూల్లో..



చాదర్‌ఘాట్‌లోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో జెండాను ఎగురవేసిన కార్పొరేషన్ ఎండి శైలజ



ఆర్‌కేపురం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో..



పద్మానగర్ కాలనీ చౌరస్తాలో జెండాను ఆవిష్కరిస్తున్న చంపాపేట కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి



76 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు



కేంబ్రిడ్జ్ పాఠశాలలో..



దివ్యజ్యోతి అనాథాశ్రమంలో..



సలీంనగర్ షాపర్స్ అండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మన్సూరాబాద్ వీకర్ సెక్షన్‌లో వేడుకల్లో పాల్గొన్న ఎల్‌బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు



దేశ భక్తి పాటలకు చిన్నారుల నృత్యం



న్యూ తక్షశిల హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి



పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల విద్యార్థులు



మూసారంబాగ్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నేత విజయసింహారెడ్డి



దిల్‌సుఖ్‌నగర్‌లో.. బీజేపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్‌యాదవ్



త్రివర్ణ వస్త్ర ధారణతో ఎస్ఎస్ కిడ్ ప్లేస్కూల్ చిన్నారులు



చంపాపేటలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరిస్తున్న సామ రమణారెడ్డి



సాయినగర్ కాలనీ రాక్‌వుడ్ స్కూల్‌లో..



గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి



నాగోలు జైపురి కాలనీలోని భాగ్య ఎన్‌క్లేవ్‌లో..



వర్ధనగర్ కాలనీలో..



చంచల్‌గూడ సీకా కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా



లింగోజిగూడ వార్డు కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



సహదేవ్‌సింగ్ నగర్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్

హరిణ వనస్థలిలో ఉద్రిక్తత

- ప్రైవేటు స్థలమని విక్రయాలు
- జెండావిష్కరణకు పిలుపుతో తరలివచ్చిన బాధితులు
- వివిధ స్టేషన్లకు తరలింపు



మన్సూరాబాద్: మన్సూరాబాద్ గ్రామ సర్వే నెంబర్–7 పెద్దకంచె స్థలం తమకు చెందిందని, సదరు స్థలాన్ని అటవీశాఖకు లీజుకు ఇచ్చామని మోసం చేస్తూ పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసిన ముఠాపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే నెంబర్–7 హరిణ వనస్థలి జాతీయ పార్కుగా అటవీశాఖ ఆధీనంలో ఉంది. ఈ స్థలం వారసత్వంగా తమకు సక్రమించిందని తప్పుడు పత్రాలు సృష్టించి పలువురు కలిసి నోటరీలు సృష్టించి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు 60, 90, 100 గజాలు ప్లాట్లుగా పేర్కొంటూ దాదాపుగా 50 వేల మందికి విక్రయించారు. జనవరి 26న జెండా ఎగురవేస్తున్నామని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి వాట్సాప్ గ్రూప్‌లో ముఠా సభ్యుడు మెసేజ్ చేయడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వర్‌రావు నేతృత్వంలో వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను వనస్థలిపురం, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

నకిలీ నోటరీలతో..

హైకోర్టు అడ్వకేట్ అని చెప్పుకుంటూ నకిలీ నోటరీలు సృష్టించి పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని బాధితులతో పాటు స్థానిక కార్పొరేటర్ డిమాండ్ చేశారు. తక్కువ ధరకు ప్లాట్లు వస్తున్నాయని పేదలు నమ్మి మోసపోయారని ఈ విషయమై గతంలోనే రెవెన్యూ, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో సమస్య ఇంత వరకు వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల స్పందించి పేద ప్రజలను మోసం చేసిన ముఠాను అరెస్టు చేసి, వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరుతున్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులు వచ్చాయి



మన్సూరాబాద్ గ్రామ సర్వే నెంబర్–7లో ప్లాట్లు ఉన్నాయని వాటిని తమ పేరుపై రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వాలని ప్రజావాణిలో దరఖాస్తులు వచ్చాయి. సర్వే నెంబర్–7 1955 వరకు సర్కారీ కంచె గాను ప్రభుత్వ రికార్డులో ఉంది. 1985లో జంగ్లత్ కంచె (రిజర్వు ఫారెస్ట్) స్థలంగా ఉంది. సర్వే నెంబర్– 7లోని 582 ఎకరాల స్థలం పూర్తిగా అటవీశాఖ స్థలమని, దీనిలో ఏలాంటి ప్రైవేటు స్థలం లేదు. నోటరీలు సృష్టించి అమ్మకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం.


–వేణుగోపాల్, సరూర్‌నగర్ మండల తహసీల్దార్

హరిణ వనస్థలి జాతీయ పార్కు స్థలం

సర్వే నెంబర్–7లోని రిజర్వు ఫారెస్టు స్థలంగా ఉన్న 582 ఎకరాలు 1994లో హరిణ వనస్థలి జాతీయ పార్కుగా ఏర్పడింది. జాతీయ పార్కు స్థలాన్ని ప్రైవేటు స్థలంగా చూపించి ఓ ముఠా వేల మందికి అమ్మకాలు జరిపారని ఆలస్యంగా తమ దృష్టికి వచ్చింది. 26న జెండావిష్కరణ చేద్దామని ముఠా సభ్యుడు పిలుపునివ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాం.

–సాయిప్రకాష్, ఫారెస్ట్ రేంజ్ అధికారి

కఠిన చర్యలు తీసుకుంటాం



ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు స్థలంగా పేర్కొని అమ్మకాలు సాగించిన ముఠాపై చర్యలు తీసుకుంటాం. సదరు ముఠాపై బాధితులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తాం. హరిణ వనస్థలి జాతీయ పార్కు స్థలం ప్రైవేటు స్థలం అంటూ అమ్మకాలు సాగిస్తున్న ముఠాపై అప్రమత్తంగా ఉండండి. తక్కువకు వస్తుందని తొందర పడి మోసపోవద్దు.

–కాశిరెడ్డి, వనస్థలిపురం ఏసీపీ

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

మలక్‌పేట: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆర్టీఏ అధికారులు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జేటీసీ ఆదేశాల మేరకు ఆదివారం మలక్‌పేట ఈస్ట్‌జోన్ ఆర్టీఓ లెక్కల కిష్టయ్య ఆధ్వర్యంలో సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడిపితే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సురక్షిత ప్రయాణం కోసం అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రమేష్‌బాబు, బలరామ్, రాధిక, నరేంద్రపాల్ సింగ్, ఏఎంవీఐలు రజిని, అశ్రఫ్ ఖాన్, మధుసూదన్‌రెడ్డి, జాన్, ఏఓలు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

నాగోలు: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం కొత్తపేట డివిజన్ ఎస్ఆర్ఎల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సుప్రజా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రజా హాస్పిటల్ మార్కెటింగ్ డీజీఎం ఎవీ రావు, దుర్గ ప్రసాద్, డాక్టర్ నీలిమ, కృష్ణకాంత్, కార్తికేయన్, భరత్, నాగరాజు, దివ్య, సౌందర్య, కిషోర్ పాల్గొన్నారు.

రక్తదాతలు.. నవజీవన స్ఫూర్తి ప్రదాతలు

మలక్‌పేట: యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ భద్రయ్య అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శాలివాహన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం మూసారంబాగ్‌లో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదాతలు నవజీవన స్ఫూర్తి ప్రదాతలన్నారు. రక్త దానంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515
9912220363
9912220365